విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న కలెక్టర్ దివాకర

విద్యార్థులకు ఇంగ్లిష్‌పై భయం పోగొట్టాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగురూరల్, ఏప్రిల్ 10 : విద్యార్థులకు ఇంగ్లిష్ భాషపై భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో దిశ ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లిష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ ముగింపు విజయోత్సవ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో డీఈవో పాణిని అధ్యక్షతన నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. 1 నుంచి 5వ తరగతికి చెందిన విద్యార్థులు ఇంగ్లిష్‌తో సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్‌ప్లే, సంభాషణ అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు మెమెంటోలు అందజేశారు. విద్యాశాఖ సెక్టోరల్ అధికారి అర్షం రాజు, దిశ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, ఎంఈవోలు పాల్గొన్నారు. అలాగే పోషకాహార ప్రముఖ్యతపై ఈ నెల 22 వరకు నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమ వాల్‌పోస్టర్లను కలెక్టర్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఈవో పాణిని, డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, డీపీఆర్వో రఫిక్, తహసీల్దార్ విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

జయంతి వేడుకల కమిటీ ఎన్నిక

ములుగురూరల్, ఏప్రిల్ 10 : అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ప్రజాసంఘాల నాయకులు సమావేశమై వేడుకల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఇగురు పైడి, అధ్యక్షుడిగా చంటి భద్రయ్య, ఉపాధ్యక్షుడిగా ముంజాల భిక్షపతిగౌడ్, కార్యదర్శిగా రొంటాల భిక్షపతి, గౌరవ సలహాదారుడిగా గుగ్గిళ్ల సాగర్‌ను ఎన్నుకున్నారు. అలాగే ప్రచార కమిటీ సభ్యులుగా చుంచు రవి, మాట్ల సంపత్, సుకుమార్, భిక్షపతి, రవి వర్మ, కొమురయ్య, కరుణాకర్, రవీందర్, రాహుల్‌నాయక్, రవిపాల్, కార్తీక్, స్వామి, శివ, అంబేద్కర్, సాంబయ్య, రాజశేఖర్‌వర్మ, తరుణ్, రాజు ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, ఏప్రిల్ 10 : మండలంలోని బాధిత కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కాటారం గ్రామంలో రంగు లక్ష్మీనారాయణ, బొల్ల ఉప్పలయ్య, గుమ్మళ్లపల్లిలో చల్ల రాజుబాయ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, నాయకులు పంతకాని సడువలి, తైనేని సతీశ్, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడువలి, శ్రీలక్ష్మీచౌదరి, చీమల వంశి, జక్కు శ్రావణ్, వంగల రాజేంద్రచారి, అశోక్, శ్రావణ్, జాడి శ్రీశైలం, మహేశ్, పసుల శంకర్, గంట సమ్మయ్య, రజాకార్, పోడేటి తిరుపతి, లింగయ్య సంతోష్, ఉన్నారు.

విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

చిట్యాల, ఏప్రిల్ 10 : విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలాచారి సూచించారు. గురువారం చిట్యాల రైతు వేదికలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ సమస్యలను ఏ మేరకు పరిష్కరించారని తెలుసుకున్నారు. లోకల్ కోర్టులో లూస్ లైన్‌లు, మిడిల్ పోల్స్, అగ్రికల్చర్ సర్వీస్‌లు తదితర వాటికి సంబంధించి వినియోగదారులు రాతపూర్వకంగా 14 ఫిర్యాదులు ఇచ్చినట్లు తెలిపారు. రెండు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతావి 45 రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఫోరం ఫైనాన్స్ చరణ్ దాస్, ఫోరం ఇండిపెండెంట్ అభ్యర్థి రామరావు, ఫోరం టెక్నికల్ అభ్యర్థి రమేశ్, ఎస్ఈ మల్చూర్, ఏవో రాజ్‌కుమార్, డీఈ పాపిరెడ్డి, ఏడీఈ సందీప్ పాటిల్, ఏఈలు చంద్రశేఖర్, మణిదీప్, సంజయ్, సబ్ ఇంజనీర్లు సుమంత్, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

మంగపేట/ కన్నాయిగూడెం, ఏప్రిల్ 10 : బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, తెలంగాణవాదులు అధిక సంఖ్యలో తరలిరావాలని ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పిలుపునిచ్చారు. మంగపేట మండలం రాజుపేట, కన్నాయిగూడెం మండలకేంద్రంలో గురువారం రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.



కన్నాయిగూడెం : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి

ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వానకు వివిధ పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు డిమాండ్ చేశారు. మండలంలోని నర్సింహాసాగర్, మల్లూరు, తిమ్మంపేట, శనగకుంట గ్రామాల శివార్లలో పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చేతికొచ్చిన వరి పంట మొత్తం నేలపాలై రైతులు అగమ్యగోచర స్థితిలో పడ్డారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కుడుమల లక్ష్మీనారాయణ, గ్రంథాలయ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, జిల్లా నాయకులు కాకుల మర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణయ్య, ఎడ్లపల్లి నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, ఎల వర్తి శ్రీనివాసరావు, రాజమల్ల సుకుమార్, మలికంటి శంకర్, చిట్టిమల్ల సమ్మయ్య, దంతనపల్లి నరేందర్, అల్లె జనార్దన్, రాజా సాహెబ్, హుస్సేన్, కర్రి శ్రీను, చదలవాడ సాంబశివరావు, కౌసర్ పాషా, సోషల్ మీడియా ఇన్‌చార్జి భోజారావు, పూజారి సతీశ్, బోడ ప్రసాద్, సుకుమార్, నర్సింహారావు, రాజుయాదవ్, శ్రీనివాసరావు, శంకర్, కాడబోయిన నరేందర్, ఉడుగుల శ్రీనివాస్, రమేశ్, కుమార్, యాకన్న, కేశవులు, వెంకటేశ్వర్‌రావు, ఐలయ్య, కనాసయిగూడెం మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు చిలుముల రాంబాబు, సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, పూజరి కిశోర్, దుర్గం నారాయణ, మఠం వెంకటేశ్, తడకల జగన్, పూజరి శ్రీనివాస్, మంచాల లక్ష్మీనారాయణ, దుర్గం రాజేశ్, యూత్ అధ్యక్షుడు నెరెడ్ల అశోక్, గ్రామ అధ్యక్షుడు తిరుపతి, సుధాకర్, నరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, కాటంరెడ్డి, నాగమల్లయ్య, నర్సింహారావు, రాజ్‌కుమార్, ప్రవీణ్, నరేశ్, పోలయ్య, వెంకటయ్య, లక్ష్మణ్, సారయ్య, రంజిత్, సురేశ్, పవన్, లాలయ్య, లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి అంజన్‌రావు పాల్గొన్నారు

సహకార సంఘాల పునర్విభజన చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కృష్ణకాలనీ, ఏప్రిల్ 10 : సహకార సంఘ మార్గదర్శకాల ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డీసీసీబీ డీజీఎం, ఏజీఎంలతో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని 10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. దీని ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు దూరం ఉన్నందున ప్రజలకు సేవలందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, దీనిని గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాల ఏర్పాటులో మూడేళ్ల పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు తొమ్మిది అంశాలను తూ.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, సహకార శాఖ అధికారి వాల్యనాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, వ్యవసాయ శాఖ ఏడీఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డీడీఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డీసీసీబీ సీఈవోలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

కాటారం : ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

కాటారంలో కలెక్టర్ క్షేత్ర పర్యటన

కాటారం : మండలంలో గురువారం కలెక్టర్ రాహుల్ పలు గ్రామాల్లో గల రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ప్రక్రియను కూడా పరిశీలించారు. ముందుగా మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి రాయితీ రుణాల కోసం దరఖాస్తుల స్వీకరిస్తున్న తీరును పరిశీలించి సూచనలు చేశారు. జిల్లాలోని మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లోని హెల్ప్ డెస్క్‌లో నేరుగా దరఖాస్తులు ఇవ్వొచ్చని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, లేకుంటే ఆదాయం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణపత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గమనించిన ఆయన ఖాళీల వివరాలు అందజేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని కొత్తపల్లి రేషన్ షాప్‌ను తనిఖీ చేసి సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతుందా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, ఎంపీడీవో బాబు, డీటీ రాంమ్మోహన్, రేషన్ డీలర్ బారిపాషా పాల్గొన్నారు.

మెగా మేళాపై అవగాహన సదస్సు

గణపురం/ రేగొండ/ టేకుమట్ల/ కృష్ణకాలనీ, ఏప్రిల్ 10: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 26 న జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఆర్డీవో రవి, రేగొండ, టేకుమట్ల ఎంపీడీవోలు వెంకటేశ్వర్‌రావు, అనిత అన్నారు. గురువవారం ఆయా మండలాల్లో వారు మండల స్థాయి అధికారులతో ఉద్యోగ మేళాపై సమీక్ష నిర్వహించారు. అధికారులు గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేసి, జాబ్ మేళాకు అధిక సంఖ్యలో యువత హాజరయ్యేలా చూడాలన్నారు. మేళాకు హాజరైయ్యే వారు ఈ నెల 15 లోపు గూగుల్ షీట్, క్యూర్ కోడ్ ద్వారా పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని వారు సూచించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, స్వేత, వీరభద్రం, విజయలక్ష్మి, ఎంపీడీవో రాంప్రసాద్, గణపురం వ్యవసాయ అధికారి ఐలయ్య, ఎంఈవో ఉప్పలయ్య, రేగొండ ఏవో వాస్‌దేవారెడ్డి, వైద్యాధికారి హిమబిందు, టేకుమట్ల ఎంఈవో సుధాకర్, ఎస్సై సుధాకర్, ఎంపీవో సురేశ్, ఆర్‌డబ్ల్యూ ఏఈ హరీశ్, పీఆర్ ఏఈ మానస, ఏవో కల్యాణి పాల్గొన్నారు. అలాగే మెగా జాబ్ మేళా నిర్వహణ ఏర్పాట్లను సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్ఆర్ పరిశీలించారు. ఆయన వెంట సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

యవత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏఎస్పీ

ఏటూరునాగారం, ఏప్రిల్ 10 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ బ్యూరో ఆదేశాల మేరకు కళాశాల ప్రతిబంధక డ్రగ్స్ కమిటీ , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మత్తు మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా బంగారు భవితకు బాటలువేసుకోవాలని కోరారు. డ్రగ్స్, ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌పై పోస్టర్ అవిష్కరించారు. సీఐ శ్రీనివాస్, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్, డాక్టర్ సుమలత, కళాశాల ప్రిన్సిపాల్ రేణుక, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు అవగాహన

ములుగురూరల్, ఏప్రిల్ 10 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భూపాలపల్లి విద్యుత్ శాఖ ఆపరేషన్ ఎస్ఈ మల్చూరునాయక్ విద్యుత్ ఉద్యోగులకు భద్రత మెరుగుపర్చుకోవడంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. ఎస్ఈ మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతే పరమావధిగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంతో పాటు వారికి సెఫ్టీ పరికరాలను అందించామని తెలిపారు. డీఈలు మల్లేశం, పులుసం నాగేశ్వర్‌రావు, ఏడీఈ వేణుగోపాల్, ఏఈలున్నారు.

కుదురుపల్లి అటవీ క్షేత్రాల్లో కార్చిచ్చు

మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 10 : మండలంలోని కుదురుపల్లి, బీరసాగర్ అటవీక్షేత్రాల్లో గురువారం కార్చిచ్చు రగులుకుంది. దీంతో విలువైన మొక్కలు అగ్నికి ఆహుతైయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు అటవిలో నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయని స్థానికులు విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలిపారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అడవికి నిప్పు పెడితే అటవీ సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్‌వో రవి హెచ్చరించారు.

తక్షణ సాయంగా రూ.20వేలివ్వాలి

గోవిందరావుపేట, ఏప్రిల్ 10 : వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయంగా ఎకరానికి రూ.20వేలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో బాధిత రైతులతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానతో వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్ట పరిహారంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ సతీశ్‌కు అందజేశారు. మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, నాయకులు చట్టిబాబు, రాజేశ్, మురళీ, రామస్వామి, రాజు, కవిత, సువర్ణ, అచ్చమ్మ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యార్థాల సేకరణ

ఏటూరునాగారం, ఏప్రిల్ 10 : స్థానిక సౌత్ రేంజ్ నుంచి పస్రా రేంజ్ పరిధిలోని అభయారణ్యంలో జాతీయ రహదారి వెంట పేరుకుపోయిన ప్లాస్టిక్‌ను తొలగించే ప్రత్యేక డ్రైవ్‌ను అటవీశాఖ అధికారులు గురువారం చేపట్టారు. ఇందులో భాగంగా 1500 కేజీల ప్లాస్టిక్‌ను సేకరించినట్లు ఎఫ్ఆర్‌వో అబ్దుల్ రెహమాన్ తెలిపారు. పెద్ద వెంకటాపూర్ అటవీ ప్రాంతంలో పర్యావణాన్ని కలుషితం చేస్తున్న వ్యక్తులకు రూ.10వేల జరిమానా విధించినట్లు తెలిపారు. సేకరించిన వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా బయటకు పంపించినట్లు తెలిపారు.

కేటీపీపీలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

గణపురం, ఏప్రిల్ 10 : చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో గురువారం 600 మెగావాట్ల ప్లాంట్‌లో బాయిలర్ ట్యూబ్ లీకేజీతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరించేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

గడ్డిగానిపల్లిలో ఇండ్లు కూల్చివేత

కృష్ణకాలనీ, ఏప్రిల్ 10 : కేటీకే -2 ఉపరితల గని తవ్వకాల నిమిత్తం సింగరేణి యాజమాన్యం స్వాధీనం చేసుకునే గడ్డిగానిపల్లి గ్రామ సమీపంలో ఇటీవల చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను గురువారం తెల్లవారుజామున భూపాలపల్లి రెవెన్యూ, సింగరేణి, మున్సిపాలిటీ, అధికారులు జేసీబీల సాయంతో పూర్తిగా కూల్చివేశారు. సిమెంట్ ఇటుకలతో నిర్మించిన సుమారు 40 నుంచి 45 ఇండ్ల నిర్మాణాలను నేలమట్టం చేశారు. భూముల స్వాధీనం కోసం రెవెన్యూ అధికారులు సైతం భూసేకరణ పనులు చేపట్టారని, ఎవరో చెప్పే మాటలు నమ్మి అమాయకులు మోసపోకూడదని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మున్సిపల్ టీపీవో సునీల్‌కుమార్, రెవెన్యూ ఆర్ఐ రామస్వామి, అజారుద్దీన్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

మావోయిస్టు ప్రకటనను ఖండించిన ఎస్పీ

ములుగురూరల్, ఏప్రిల్ 10 : మావోయిస్టు పార్టీ నాయకులు కర్రెగుట్ట వద్ద బాంబులు పెట్టామని, ప్రజలు గుట్టపైకి రావొద్దని మావోయిస్టు పార్టీ అగ్రనాయకురాలు శాంత పేరుతో వెలువడిన ప్రకటనను ఎస్పీ శబరీశ్ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. మావోయిస్టులు అమాయక ఆదివాసీలను బాంబులు పెట్టి హతమార్చుతూ వారిని పోలీస్ ఇన్‌ఫార్మర్లుగా ముద్ర వేయడం సమంజసం కాదని అన్నారు. ఆదివాసీల ఎవరికీ భయపడాల్సిన పని లేదని, పోలీసులు రక్షణగా ఉంటారని తెలిపారు. మావోయిస్టులు అడవుల్లో ఉండి సాధించేది ఏమి లేదని, లొంగిపోయి ప్రశాంత జీవితం గడపాలని సూచించారు.

అంబేద్కర్ విగ్రహాలను అలంకరించాలి

ములుగు, ఏప్రిల్10 (నమస్తే తెలంగాణ) : అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని 16 ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను ఆయా పంచాయతీ కార్యదర్శులు అలంకరించి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని డీపీవో ఒంటేరు దేవరాజు గురువారం ఆదేశాలు జారీ చేశారు. జయంతి ఉత్సవాలను ఈ నెల 14న ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. విగ్రహాలను, పరిసర ప్రాంతాలను శుభ్ర పర్చడంతో పాటు అవసరమైన చోట విగ్రహాలకు రంగులు వేసి పూలమాలలతో అలంకరించాలని ఆదేశించారు.

బడిబాటలో ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

గణపురం, ఏప్రిల్ 10 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు 'మా బడిలో చేరండి..మీ భవిష్యతుకు మాది భరోసా..' అని హామీ ఇస్తూ ప్రధానోపాధ్యాయుడు దేసు సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో వినూత్న ప్రచారం చేపట్టారు. వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం గురువారం ముందస్తు బడిబాట నిర్వహించారు. గణపురం ఎంపీపీఎస్ పాఠశాలను ఉపాధ్యాయుల బృందం సందర్శించి, ఐదో తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ మెటీరియల్స్, బిస్కట్ ప్యాకెట్లు, కరపత్రాలు అందజేసి పాఠశాలకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

రేగొండ, ఏప్రిల్ 10 : వేసవి కాలం యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలోని రాయపల్లె, కనిపర్తి గ్రామాల్లో ఓవర్‌లోడ్ ఉన్నట్లు గుర్తించి, ఆ గ్రామాల్లో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చి గురువారం ప్రారంభించారు. గ్రామంలో సమస్యలు గుర్తించి, లోవోల్టేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంన్నట్లు ఏఈ రాజు తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రు, లైన్‌మెన్ శ్యామ్, రజింత్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల, ఏప్రిల్ 10 : మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు ఓనపాకల శ్రావణ్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం పార్టీ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్ నాయకులతో కలిసి మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రావణ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య, మారపెల్లి రాజకొమురయ్య ఉన్నారు.

సన్న బియ్యం పంపిణీ పరిశీలన

మల్హార్, ఏప్రిల్ 10 : మండలంలోని తాడిచర్లలో గురువారం సన్న బియ్యం పంపిణీని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి బియ్యంపై ఆరా తీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డీసీవో శ్రీనాథ్, తహసీల్దార్ రవికుమార్, డీటీ శ్రీనివాస్, ఆర్ఐ రాజశేఖర్, డీలర్ ధనంజేయులు, సురేశ్ ఉన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం..

గణపురం, ఏప్రిల్ 10 : సింగరేణి ఓసీ త్రీ లో భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తామని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. గురువారం నగరంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో భూసేకరణ కోసం ప్రాథమిక ప్రకటన ప్రచురించిన 38.05 గుంటలు & 26.22 గంటల విస్తీర్ణం గల భూములపై గ్రామసభ నిర్వహించారు. గతంలో ప్రచురించిన ప్రాథమిక ప్రకటనలు 38.05 & 26.22 ఎకరముల ప్రాథమిక ప్రకటన భూసేకరణ జాబితాలను గ్రామస్తులు, రైతులకు చదివి వినిపించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో లిఖిత పూర్వకంగా తెలుపాలన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎమ్మార్వై దేవేందర్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

జాదరావుపేటలో భూ సేకరణ గ్రామసభ

కాటారం, ఏప్రిల్ 10 : మండలంలోని జాదరావుపేటలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా రఘుపల్లి, జాదరావుపేట, వీరాపూర్ రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ గ్రామసభ గురువారం జరిగింది. ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు సేకరించే భూముల వివరాలను తహసీల్దార్ నాగరాజు రైతులకు చదివి వినిపించారు. పలువురు రైతుల నుంచి అభ్యంతరాలు తెలిపారు. కాలువల నిర్మాణంతో నష్టం కలుగుతుందని రఘుపల్లి చెరువు పక్క నుంచి కాలువ నిర్మాణ అలైన్మెంట్ మార్చాలని కోరారు. రైతులు నష్టపోకుండా ప్రస్తుత సర్వేను ఆపి మళ్లీ సర్వే చేపట్టి న్యాయం చేయాలని అధికారులకు విన్నవించారు. నాయబ్ తహసీల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెస్క్యూ టీంకు కేటీపీపీ సీఈ అభినందన

గణపురం,ఏప్రిల్ 10 : కేటీపీపీ ప్లాంట్ లోపలి పరిసరాల్లో మంటలు అంటుకోగా వెంటనే స్పందించి ఆర్పివేసిన రెస్క్యూ టీంను కేటీపీపీ సీఈ శ్రీప్రకాశ్ గురువారం అభినందించారు. సోమవారం రాత్రి వచ్చిన గాలి దుమారానికి అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయని, క్రమక్రమంగా తీవ్రత ఎక్కువ అవుతుండడంతో సంబంధిత అధికారులు చీఫ్ ఇంజినీర్ శ్రీ ప్రకాశ్ విషయాన్ని తెలిపారు. వెంటనే ఆయన సింగరేణి ఏరియా జీఎం సహకారాన్ని కోరగా రెస్క్యూ బృందం అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదంతో పాటు భారీ నష్టం తప్పింది. రెస్క్యూ బృందానికి సహకరించిన సింగరేణి అధికారులకు సీఈ కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

ఇసుక రీచ్ కోసం గ్రామసభ నిర్వహించాలి

మంగపేట, ఏప్రిల్ 10 : మండలంలోని కత్తిగూ